# నూతన రోడ్లకు రూ.25 కోట్ల నిధులు

## ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

**వరంగల్ వాయిస్, కాటారం :** మంథని నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ సీఆర్ఆర్ నిధుల నుంచి నూతన రోడ్లకు రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మంథని నియోజకవర్గంలోని, పీడబ్ల్యూడీ రోడ్ నుంచి ఎల్ మడుగు వయా ఖానాపూర్, కమాన్ పూర్ నుంచి పెంచికల్ పేట, రాజాపూర్ నుంచి మంగపేట (కమాన్ పూర్), దామెర కుంట నుంచి మానేరు (అరేంద), ఒడిపిలపంచ నుంచి గూడూరు, గుండ్రాత్ పల్లి నుంచి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్, పీడబ్లూడీ రోడ్డు నుంచి ధన్వాడ వయా బూడిది పల్లి వరకు సీఆర్ఆర్ కింద రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామం వద్ద పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఎల్ మడుగు వరకు వయా ఖానాపూర్ 5కిలోమీటర్ల రోడ్డు వెడల్పుకు రూ.7 కోట్ల నిధులు, కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ నుంచి పెంచికల్ పేట వరకు రోడ్డు వెడల్పు మూడు కిలోమీటర్లకు రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రాజాపూర్ బ్రిడ్జి, రోడ్డు కోసం రాజాపూర్ నుంచి మంగపేట (కమాన్ పూర్) వరకు రూ.3 కోట్ల ఐదు లక్షలు నిధులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో ఒడిపిల వంచ నుంచి గూడూరు వరకు రోడ్డు కొరకు 2.5 కిలోమీటర్లకు రూ. 3 కోట్ల నిధులు, గుండ్రాత్ పల్లి గ్రామం నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ 2 కిలోమీటర్లు రూ.2 కోట్ల నిధులు, పీ డబ్ల్యు డీ రోడ్డు 3 దామరకుంట నుండి మానేరు (ఆరేంద) వరకు 2 కిలోమీటర్లురూ. 2 కోట్లు నిధులు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ధన్వాడ గ్రామం వయా బూడిది పల్లి వరకు 3.7 కిలోమీటర్ల రోడ్డు రూ.3 కోట్ల 95 లక్షలు నిధులు తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో సీఆర్ఆర్ నుంచి మొత్తం మంథని నియోజకవర్గానికి రూ.25 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయం ప్రకటన లో పేర్కొంది. ఈ మేరకు మంథని, కమాన్ పూర్ , కాటారం మండలాలకు రోడ్లకు నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మంథని, కమాన్ పూర్, కాటారం మండలం, ఖానాపూర్, పెంచికల్ పేట, కమాన్ పూర్, రాజాపూర్, దామెర కుంట, గుండ్రాత్ పల్లి, ఒడిపిలవంచ, గూడూరు, ధన్వాడ ఇతర గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రో కబడ్డీ జెర్సీ టీ షర్ట్స్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కేయూ :** ఈ నెల 19 నుంచి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగబోవు ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ కబడ్డీ పోటీలకు సంబంధించిన "ప్రో కబడ్డీ జెర్సీ టీ షర్ట్స్"ను కేయూ రిజిస్టర్ మల్లారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్టర్ మల్లారెడ్డి హాజరై "ప్రో కబడ్డీ టీషర్ట్" విడుదల చేశారు. ప్రో కబడ్డీ క్రీడాకారులకు అందచేసిన టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన డాక్టర్ చిర్ర రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ మంతిని శంకర్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అక్రమ కాంటాలను అరికట్టాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** జిన్నింగ్ మిల్లులో జరుగుతున్నటువంటి అక్రమ కంటాలను అరికట్టాలని, కొనుగోలు దారులు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు శుక్రవారం కలిసి విన్నవించారు., పత్తికి సరైన ధర పలకాలని కోరారు. తేమ 12శాతం మీద కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతుకు నష్టం కలుగుతుందని కాబట్టి, 18శాతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ వ్యవసాయ మార్కెట్ యార్డులోనే పత్తిని కొనుగోలు చేయాలని సూచించారు. అదేవిధంగా చైర్మన్ ను శాలువాతో, రైతు సంఘం కండువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు లంకదాసరి అశోక్, అశోక్ వంఖ్య, నడికూడ మండల అధ్యక్షులు వంకే రాజు కార్మికులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా



**వరగల్ వాయిస్, వర్ధన్నపేట :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెల్లం కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా తెలంగాణలో రూ.7500 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా కేవలం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేయాలన్న దురుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు ఎందుకు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేయలేదో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతుంది. ఇప్పటికైనా ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జీవన్, ఏబీవీపీ కార్యకర్తలు శివమణి, ప్రశాంత్, కార్తీక్, సన్నీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

### కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్



**వరంగల్ వాయిస్, శంభునిపేట :** ప్రభుత్వం పేదల కోసం తక్కువ ధరకు కరెంట్ మీటర్లు అందిస్తుందని, దీనిని అందరూ ఉపయోగించుకోవాలని 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా 37వ డివిజన్ ఎంఎం నగర్, గిరిప్రసాద్ నగర్ కాలనీలల్లో కరెంట్ మీటర్లు లేని కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూ.920/-లకే మీటర్లు ఇస్తున్న కార్యక్రమంలో భాగంగా కాలనీలో విద్యుత్ ఏఈ నలివెల రవి, లైన్ మన్ రఘులతో ప్రజలకు అవగాహనా కల్పిస్తూ దరఖాస్తులు చేసుకున్న వారికి నూతన మీటర్లు అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ కొండా దంపతుల సహకారంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహజ్యోతి ఉచితంగా 200 యూనిట్స్ కరెంట్ పథకం స్లమ్స్, దళిత వడలలోని కాలనీ వాసులందరు లబ్ధిపొందాలంటే అందరు మీటర్లు పెట్టుకోవాలని, అందుకు ఇప్పుడు ప్రభుత్వం తక్కువ ఖర్చుకే మీటర్లు ఇస్తుందన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహజ్యోతి పథకాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాలనీ పెద్దలు ఎస్ డీ షబ్బీర్, శ్రీను, సింగారపు ఏలీయా, రాజు, జగన్, రాజు, రవీందర్, కాలనీ అభివృద్ధి కమిటీ ముఖ్య నాయకులతో పాటు ప్రజలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని అంతం చేయాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** క్షయ వ్యాధిని అంతం చేయాలని డా.గుగులోత్ రవి అన్నారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ (టీబి )వ్యాధి నిర్ధారణకు 2 వారాలు నుంచి తగ్గని దగ్గు, జ్వరం ఉన్న వారి నుంచి మండలంలో ఉన్న గ్రామాల నుంచి తెమడ (కళ్ళే )44 శాంపిల్స్ తీసుకున్నట్లు వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స, రూ.500 పారితోషికం అందజేస్తారని తెలిపారు. అదే విధంగా మండలంలో టీబిని అంతం చేయడానికి వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని, త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుదర్శన్, ఆచార్యలు, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి చందన్‌కు సిల్వర్ మెడల్



**వరంగల్ వాయిస్, కేయూ :** సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 7 మధ్య, కర్ణాటక, బెంగుళూర్ లోని జలహల్లి ఎయిర్ ఫోర్సు స్టేషన్ లో జరిగిన "అల్ ఇండియా వాయు సైనిక్ క్యాంపు"లో కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల (కోఎడ్యుకేషన్), బీటెక్ (మెకానికల్) మూడవ సంవత్సరం ఎయిర్ వింగ్ ఫ్లైట్ కాడేట్ బి.సాయి చందన్ "రేడియో కంట్రోలర్ అఫ్ ఎయిర్ మోడలింగ్"లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ క్యాంపులో దేశ వ్యాప్తంగా 608 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ అధిపతి డాక్టర్ సీహెచ్.రాధిక, కళాశాల ఎన్ సీసీ ఆఫీసర్ డాక్టర్ బి.అనిల్ కుమార్, ఏరో మోడలింగ్ ఇన్ స్ట్రక్టర్ శ్యాం సుందర్ తదితరులు సాయి చందన్ ను అభినందించారు.

## అపెక్స్ బ్యాంక్ బోర్డు డైరెక్టర్ల సమావేశం

### హాజరైన టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ 79వ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై,టర్నోవర్స్, బ్యాంక్ పురోగతిపై, ఐటీ రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్ నెస్, ఆర్బీఐ, నాబార్డ్ సర్క్ లర్ల అమలుపై, రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, డైరక్టర్లు, చిట్టి దేవేందర్ రెడ్డి, కంభం శ్రీనివాస్ రెడ్డి, అడ్డీ బోజా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర రావు, రమేష్ రెడ్డి, ప్రొఫెషనల్ డైరక్టర్లు మోహనయ్య, టేస్కాబ్ ఎండీ గోపి, ఆర్సీఎస్ ఉదయ్ కుమార్, శ్రీనివాస్ రావు, నాబార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్ ,టేస్కాబ్ సీజీఏం జ్యోతి పాల్గొన్నారు.